## Namaste Telangana

# జోనల్ పోస్టుల్లో 80% స్థానికులకు అవకాశమివ్వాలి

- కార్యవర్గ సమావేశంలో తెలంగాణ ఉద్యోగుల సంఘం నేతలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రాన్ని 27జిల్లాలుగా పునర్వ్యవస్థీకరిస్తూ సీఎం కేసీఆర్ తీసుకొన్ని సాహసోపేత నిర్ణయాలను స్వాగతిస్తున్నామని తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఏ పద్మాచారి, ప్రధాన కార్యదర్శి ఎస్ విజయమోహన్ అన్నారు. కొత్త జిల్లాల్లో అదనపు పోస్టులు మంజూరు చేయాలని, వాటిని టీఎస్‌పీఎస్సీ ద్వారా భర్తీచేయాలని కోరారు. తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం గురువారం హైదరాబాద్‌లో జరిగింది. సమావేశం తీర్మానాలను సంఘం అధ్యక్ష కార్యదర్శులు మీడియాకు విడుదల చేశారు. జోనల్ పోస్టులను జిల్లా క్యాడర్ పోస్టులుగా పరిగణించాలని, 80 శాతం స్థానికులకు కేటాయించాలని కోరింది. గ్రూప్-1 పోస్టులకు రాష్ట్రస్థాయిలో 85 శాతం స్థానికులకు, 15 శాతం స్థానికేతరులకు అవకాశం ఇవ్వాలని సూచించింది.